


క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
ఆది వారం 26-04-2026

# వెండి వ్యాపారులే టార్గెట్.. !

**అసలు వెండితో నమ్మించి.. నకిలీతో మోసం..**

**ఐదుగురు వ్యక్తులు అరెస్ట్ 8.4 కిలోల**

వెండి వ్యాపారులను టార్గెట్ చేస్తూ భారీ మోసాలకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్‌రాష్ట్ర ముఠా సభ్యులను శనివారం మహంకాళి పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ముఠా వెండి వ్యాపారులను పరిచయం చేసుకుని ఒకటిరెండుసార్లు అసలు వెండిని అమ్మి .. ఆ తర్వాత నకిలీ వెండిని చేతిలో పెట్టి లక్షల డబ్బుతో ఉడాయిస్తారు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితామూర్తి వివరాలు వెల్లడించారు..

02

# మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో ఇసుక కమిటీ సమావేశం

**శాస్త్రీయ పద్ధతిలో ఇసుకను తొలగించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**చెక్‌డ్యామ్‌లు కాపాడడం, నీటి నిల్వ సామర్థ్యం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం**

**అక్రమ ఇసుక తవ్వకాలతో చెక్‌డ్యామ్‌లు దెబ్బతినే ప్రమాదం**

**అక్రమ రవాణా నివారణకు కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



06

# స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ ఫోకస్

కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి: నీలం మధు

సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ బలం

సిద్దిపేటలో మళ్లీ కాంగ్రెస్ జెండా లక్ష్యం

జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలపై కన్ను

గ్రూపు విభేదాలకు చెక్ – ఐక్యంగా ముందుకు

అభ్యర్థుల ఎంపికలో కష్టపడేవారికి ప్రాధాన్యం

పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

మెదక్ పార్లమెంట్‌లో క్లీన్ స్వీప్ ధీమా

05

సిద్దిపేట, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 25: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని లక్ష్యంగా పెట్టుకొని ప్రతి కార్యకర్త సమరోత్సాహంతో పనిచేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు.




# రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు..

**రాయిగూడెం 'ప్రజా దర్బార్'లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి**

**న్యాయమైన సమస్య అయితే పరిష్కరించే బాధ్యత తనదేనని హామీ**




03

# వెండి వ్యాపారులే టార్గెట్.. !

వెండి వ్యాపారులను టార్గెట్ చేస్తూ భారీ మోసాలకు పాల్పడుతున్న ఐదుగురు అం తర్రాష్ట్ర ముఠా సభ్యులను శనివారం మహంకాళి పోలీ సులు అరెస్ట్ చేశారు. ఈ ముఠా వెండి వ్యాపారులను పరిచయం చేసుకుని ఒకటిరెండుసార్లు అసలు వెండిని అమ్మి .. ఆ తర్వాత నకిలీ వెండిని చేతిలో పెట్టి లక్షల డబ్బుతో ఉడాయిస్తా రు. శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సికింద్రాబాద్ జోన్ డీసీపీ రక్షితామూర్తి వివరాలు వెల్లడించారు.. సికింద్రాబాద్‌లోని ఆవుల మందకు చెందిన హీరాలాల్‌వర్మ గత పదేళ్లగా మహంకాళి స్ట్రీట్‌లో శ్రీజదాంబ ఇండస్ట్రీస్ పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్నారు.

గత నెల 25న సాయంత్రం నాలుగున్నరగంటలకు ఆయన రెగ్యులర్ కస్టమర్ రాజేశ్ మరో వ్య క్తితో కలిసి దుకాణానికి వచ్చారు. వారు సుమా రు పది కిలోల బరువున్న మూడు వెండి కడ్డీలను సుమారు అరవైశాతంపైగా స్వచ్ఛత కలిగినవిగా తెచ్చారు. దానికి సంబంధించి దుర్గా బులియన్ రిఫైనరీ ఇచ్చిన ప్యూరిటీ సర్టిఫికెట్‌ను కూడా చూశారు. గతంలో రాజేశ్ పలుమార్లు లావాదేవీలు జరిపి ఉండడంతో ఫిర్యాదుదారుడు వారి ని నమ్మి ఆ మెటీరియల్‌ను పరీక్షించకుండానే దానికి బదులుగా రూ.15లక్షల విలువైన 6.350కిలోల స్వచ్ఛమైన వెండికడ్డీలను వారికి అప్పగించారు. వారు వెళ్లిన తర్వాత ఆ మెటీరియల్‌ను పరీక్షించగా అందులో ఏ మాత్రం వెం డి లేదని తేలింది. దీంతో తాను మోసపోయానని గ్రహించిన బాధితుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఇదే ముఠా మహంకాళి , మార్కెట్ పోలీస్ స్టేషన్ల పరిధిలో కూడా ఇదే తరహాలో మోసాలకు పాల్పడి సుమారు 12.5కిలోల వెం డిని కాజేసినట్లు దర్యాప్తులో తేలింది. ఈకేసులో ప్రధాన నిందితుడు ఉత్తర్‌ప్రదేశ్ ఆగ్రాకు చెందిన 59ఏళ్ల ఆర్‌ఎంపీ డాక్టర్ హృదయేశ్‌కుమార్‌తో పాటు రిటైర్డ్ వాటర్ వర్క్స్ ఉద్యోగి సుశీల్‌కుమార్‌వర్మ, ఆటోడ్రైవర్ ప్రిన్స్ అలియాస్ లడ్డు సోని, ఇటావాకు చెందిన వ్యాపారి రాజీవ్ జైన్, మధ్యప్రదేశ్ అశోక్‌నగర్‌కు చెందిన సోను కుష్వాహాలను పోలీసులు అరెస్ట్ చేశారు. వీరిని ఆగ్రా , మధ్యప్రదేశ్‌లలో అరెస్ట్ చేసి ట్రాన్సిట్ వారెంట్‌పై నగరానికి తరలించారు. నిందితుల నుంచి 8.4కిలోల వెండి, రూ.1.5లక్షల నగదు , నాలుగు మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.

**రెండుసార్లు అసలు వెండి ఇచ్చి ఆపై ఢ**

ఆగ్రాకు చెందిన ఈ ముఠా హైదరాబాద్‌లో ఇతరుల ద్వారా తరచుగా వెండివ్యాపారులను కలుస్తారు. వెండి



మార్పిడి వ్యాపారానికి ఒప్పందం కుదుర్చుకుంటారు. రెండుసార్లు 60శాతం స్వచ్ఛతతో ఉన్న వెండిని ఇచ్చి అందు కు అనుగుణంగా వందశాతం స్వచ్ఛతతో కూడిన వెండిని తిరిగి తీసుకుంటారు. ఇలా రెండుసార్లు అసలు వెండిని ఇచ్చి మూడోసారి నకిలీతో మో సం చేస్తారు. ఇలా ముఠాపై గతంలో కూడా హై దరాబాద్‌లో రెండు కేసులు నమోదయ్యాయి. ఈ ముఠా నకిలీ వెండిని ఉత్తరప్రదేశ్‌లో తయారుచేసి నగరానికి తీసుకొస్తారు. రెండుసార్లు నిజమైన వెండిని ఇచ్చి మార్పిడి చేసుకున్న తర్వాత మూడవసారి ఏమాత్రం వెండిలేని కడ్డీలను తెస్తారు. వీటికి నకిలీ ప్యూరిటీ సర్టిఫికెట్లను సృష్టించి వ్యాపారుల నుంచి అసలైన వెండిని తీసుకొని పరారవుతారు. రాగి, టిన్, కడియంతోపాటు ఇతర రసాయనాలు కలిపి ఈ నకిలీ వెండి తయారు చేస్తున్నారు. ఇలా తయారుచేసిన వెండిని కోసి చూసినా అది అచ్చం వెండిలా గా కనిపిస్తుండడంతో చాలామంది వ్యాపారులు బోల్తాపడుతున్నారని పోలీసులు తెలిపారు. వెండి వ్యాపారులు ప్రతీ లావాదేవీకి ముందు సరుకును ఖచ్చితంగా పరీక్షించుకోవాలని సూ చించారు. కొత్త, రెగ్యులర్ కస్టమర్లపై కూడా పూ ర్తిగా నమ్మకం ఉంచకూడదని హెచ్చరించారు. ఈ ముఠా ఇప్పటికే మధ్యప్రదేశ్, ఒడిశా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో ఇదే తరహాలో నేరాలకు పాల్పడినట్లు గుర్తించామని పోలీసులు చెప్పారు. ఆ కేసును విజయవంతంగా ఛేదించిన సికింద్రాబాద్ జోన్ అడిషనల్ డీసీపీ నరసయ్య, మహంకాళి ఏసీపీ శ్రీధర్, ఇన్‌స్పెక్టర్ రవికుమార్, డిటెక్టివ్ ఇన్‌స్పెక్టర్ రంగారెడ్డి, డీఎస్ఐ ప్రసాద్‌రెడ్డి తదితరులను ఉన్నతాధికారులు అభినందించారు.

# హైదరాబాద్ కలెక్టర్‌గా ప్రియాంక ఆల

తెలంగాణలో శనివారం రాత్రి జరిగిన ఐఏఎస్ బదిలీలలో భాగంగా హైదరాబాద్ జిల్లా కలెక్టర్‌గా పనిచేస్తున్న హరిచందన దాసరిని బదిలీ చేస్తూ ఆమె స్థానంలో డాక్టర్ ప్రియాంక ఆల నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.. ప్రస్తుతం జీహెచ్ఎంసీ ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ప్రియాంక ఆల గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్‌గా పనిచేశారు. ఈ బదిలీల్లో భాగంగానే జీహెచ్ఎంసీలోని ఐదుజోనల్ కమిషనర్ల బదిలీలు జరిగాయి గోల్కొండ జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ముకుందరెడ్డిని బదిలీ చేస్తూ ఆయన స్థానంలో పీ ఉదయ్‌కుమార్‌ను, ఖైరతాబాద్ జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న ప్రియాంక ఆల స్థానంలో బదావత్ సంతోష్‌ను, శేరిలింగంపల్లి జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న భోర్ఖడే హేమంత్ సహదేవ్ స్థానంలో నారాయణ్ అమిత్ మాలెంపాటిని, ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న హేమంత కేశవ్‌పాటిల్



స్థానంలో వికాస్‌మహతోను, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న అపూర్వ్ చౌహాన్ స్థానంలో మయాంక్‌సింగ్‌ను, రాజేంద్రనగర్ జోనల్ కమిషనర్‌గా పనిచేస్తున్న మందమకరందును బదిలీ చేస్తూ ఆయన స్థానంలో శ్రీనివాసరెడ్డిని నియమిస్తూ ప్రభుత్వ ప్రధానకార్యదర్శి రామకృష్ణారావు ఉత్తర్వులు జారీ చేశారు.



# వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని సందర్శించిన ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు

**- వ్యవసాయ విశ్వవిద్యాలయం కార్యకలాపాలపై అవగాహన కల్పించిన అధికారులు**

**- వ్యవసాయ రంగంలో ని సవాళ్లు, అవకాశాలను వివరించిన ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య**

**గండిపేట(క్రైం మిర్రర్):** శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్లకు ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బోధన , పరిశోధన, విస్తరణ కార్యకలాపాలపై శనివారం ఒక్కరోజు శిక్షణ, క్షేత్ర సందర్శన కార్యక్రమాన్ని నిర్వహించారు. రాజేంద్రనగర్ లోని విస్తరణ విద్యా కేంద్రంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో వ్యవసాయ విశ్వవిద్యాలయం లో అమలవుతున్న కార్యకలాపాల గురించి రిజిస్ట్రార్ డాక్టర్.జి.ఈ.సి.హెచ్ విద్యాసాగర్ వివరించారు. అనంతరం, ఉపకులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య శిక్షణలో ఉన్న డిప్యూటీ కలెక్టర్లను ఉద్దేశించి ప్రసంగిస్తూ..ఈ రోజు ఇక్కడకి ఒక్కరోజు శిక్షణ కు వచ్చిన డిప్యూటీ కలెక్టర్లు తాము చేపట్టే విధులలో ఉత్తమంగా రాణించాలంటే ప్రజల నుంచి వచ్చే అభ్యర్థనలు వినడం, వాటిని పరిష్కరించడం, వారి నుంచి నేర్చుకోవడం, వాటిని అమలు పరచడం వంటి లక్షణాలు అలవర్చుకోవడం ఎంతైనా అవసరమని ఆయన సూచించారు. తమ వద్దకు వచ్చే ప్రజల సాధకబాధకాలను వినడంతో పాటు వాటిని అర్థం చేసుకొని పరిష్కారం కనుగొనే విధంగా ఆలోచన చేసినప్పుడే మంచి పనితీరు సాధ్యమవుతుందని అన్నారు. స్వాతంత్రం అనంతరం వ్యవసాయ రంగంలో వచ్చిన చారిత్రక నేపథ్యాల గురించి వివిధ మైలురాళ్ల గురించి ఆయన వారికి వివరించారు. ఈ రంగంలో వచ్చిన హరిత విప్లవంతో పాటు నీలి, తెలుపు, పసుపు విప్లవాల గురించి ఆయన తెలిపారు. భారత దేశం ఆహార పదార్థాలు దిగుమతి చేసుకునే స్థాయి నుంచి ఆహార ధాన్యాల ఎగుమతి వరకు జరిగిన శాస్త్ర, సాంకేతిక, విధాన పరమైన ప్రగతిని ఆయన డిప్యూటీ కలెక్టర్లకు వివరించారు. అలాగే, వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న ప్రధాన సవాళ్లైన రైతు సంక్షోభం, అప్పుల భారం, రైతుల పేదరికం, విపణిలో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయం పై వాతావరణ మార్పుల ప్రభావం వంటి పలు అంశాల గురించి ఆయన వివరించారు. వ్యవసాయం లోకి యువతను ఆకర్షించాలంటే డిజిటల్ అగ్రికల్చర్ ఉత్తమ మార్గమని ఆయన అన్నారు. రైతు అనుకూల విధానాలు రూపొందించాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. సుస్థిర వ్యవసాయ కేంద్రం సంచాలకులు ప్రొఫెసర్ సమరెందు మహంతి మాట్లాడుతూ వ్యవసాయ ఎగుమతులు మరి ముఖ్యంగా బియ్యం ఎగుమతి కి ఉన్న అవకాశాలు, సవాళ్ల గురించి వివరించారు. విశ్వవిద్యాలయం మానవ వనరుల అభివృద్ధి కేంద్రం గౌరవ సంచాలకులు డాక్టర్ అయ్యంగార్ కూడా ప్రసంగించారు. ట్రైనీ డిప్యూటీ కలెక్టర్లు మధ్యాహ్నం రాజేంద్రనగర్ లోని వ్యవసాయ పరిశోధన సంస్థలో ఉన్న మొక్క జొన్న, వరి పరిశోధన కేంద్రాలతో పాటు సెంటర్ ఫర్ డిజిటల్ అగ్రికల్చర్ అండ్ టెక్నాలజీని కూడా సందర్శించారు.



# మోతే అంగన్వాడీ కేంద్రం లో ఈసిసిఈ డే నిర్వహణ..!




**జగిత్యాల జిల్లా బ్యూరో(క్రైమ్ మిర్రర్):** ఐ సి డి ఎస్ ప్రాజెక్టు జగిత్యాల ఆధ్వర్యంలోని మోతే సెక్టార్ మూడవ అంగన్వాడి సెంటర్ నందు ఈ సి సి ఈ డే నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ మమత మాట్లాడుతూ పిల్లలు సర్వతో ముఖ అభివృద్ధికి గాను మూడు సంవత్సరాల నుండి 6 వరకు అంగన్వాడి కేంద్రంలో నిర్వహించే విద్యలో భాగంగా శారీరకంగా, మానసికంగా, సృజనాత్మకత, మేధో అభివృద్ధి ఇలా పలు విధాలుగా అభివృద్ధి పరిచే కేంద్రము అంగన్వాడి కేంద్రం అని తెలిపారు. తర్వాత పిల్లలతో ఆటలు, పాటలు, పూర్వ గణిత భావనలు (ఆకారాలు,రంగులు గుర్తింపు, ప్లే కార్డ్స్ గుర్తించి)చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మమత సూపర్వైజర్ నిర్మల అంగన్వాడి టీచర్ సుమలత,తల్లులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ముగిసిన జనగణన 2027 శిక్షణ తరగతులు

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మర్రిగూడ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఆవరణలో భారత జనగణన 2027 ప్రక్రియపై నిర్వహించిన, మండల స్థాయి శిక్షణ తరగతులు శనివారం విజయవంతంగా ముగిశాయి. ఈ కార్యక్రమానికి మండల రెవిన్యూ అధికారి జక్కర్తి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేశ భవిష్యత్తు ప్రణాళికలకు జనగణన అత్యంత కీలకమని, ఎన్యూమరేటర్లు అంకితభావంతో పనిచేయాలని సూచించారు. మాస్టర్ ఫీల్డ్ ట్రైనర్లు రజనీకాంత్, శంకరయ్యలు మొత్తం 69 మంది ఎన్యూమరేటర్లు, సూపర్‌వైజర్లకు రెండు విడతలుగా సమగ్ర శిక్షణను అందించారు. క్షేత్రస్థాయిలో గణన సమయంలో పాటించాల్సిన నిబంధనలు, ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన మొబైల్ యాప్ వినియోగం, ప్రజల నుంచి ఖచ్చితమైన సమాచారాన్ని సేకరించడంలో తీసుకోవాల్సిన మెళకువలపై ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన ఎస్.జి.టిలు, స్కూల్ అసిస్టెంట్లు, ఈ శిక్షణలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పాటిస్తూ, ఎటువంటి తప్పులు లేకుండా గణన ప్రక్రియను పూర్తి చేయాలని ఎంపీడీఓ మునయ్య ఈ సందర్భంగా స్పష్టం చేశారు. శిక్షణ అనంతరం ఉపాధ్యాయులకు ప్రాక్టికల్ డెమో ద్వారా వివరాల సేకరణపై పూర్తిస్థాయి స్పష్టతనిచ్చారు.



# రాజకీయాలకు అతీతంగా ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు

- రాయిగూడెం 'ప్రజా దర్బార్'లో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి వెల్లడి
- న్యాయమైన సమస్య అయితే పరిష్కరించే బాధ్యత తనదేనని హామీ

**ఖమ్మం క్రైమ్ మిర్రర్ బ్యూరో:** ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదన్నదే ఈ ప్రజా ప్రభుత్వ ప్రధాన ఉద్దేశమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి స్పష్టం చేశారు. ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పాలేరు నియోజకవర్గంలో వినూత్నంగా చేపట్టిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని శనివారం రాయిగూడెం క్లస్టర్ పరిధిలో నిర్వహించారు. రాయిగూడెం, అజయ్‌తండా, చెరువుమాదారం, మంగాపురం తండా, అప్పలనరసింహపురం, బుద్ధారం, కట్టుకాచారం, కొంగర, రాజారాంపేట, భైరవునిపల్లి గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజలతో మంత్రి పొంగులేటి ముఖాముఖి భేటీ అయ్యారు.

**- పారదర్శక పాలన - ప్రజల ముంగిటకే యంత్రాంగం**

గతంలో ప్రజలు తమ గోడు చెప్పుకోవడానికి సరైన వేదిక లేక ఇబ్బందులు పడ్డారని, కానీ నేడు అధికారులే ప్రజల వద్దకు వచ్చి సమస్యలు వింటున్నారని మంత్రి తెలిపారు. "ఇది కేవలం ఒక రోజు కార్యక్రమం కాదు, నిరంతరం జరిగే ప్రక్రియ. మీ కష్టాలను వినే చిత్తశుద్ధి ఈ ప్రభుత్వానికి ఉంది కాబట్టే ధైర్యంగా మీ మధ్యకు రాగలుగుతున్నాం" అని ఆయన పేర్కొన్నారు.

**- క్లస్టర్ల వారీగా.. క్షుణ్ణంగా పరిష్కారం**

ప్రజా దర్బార్‌ను కేవలం సభలా కాకుండా, ప్రతి పంచాయతీకి ఒక క్లాస్‌రూమ్ కేటాయించి అధికారులను కూర్చోబెట్టడం ద్వారా సమస్యలను లోతుగా అధ్యయనం చేస్తున్నామని చెప్పారు. స్పాట్‌లోనే పరిష్కరించే వీలున్న సమస్యలను వెంటనే తేల్చేయాలని, మిగిలిన వాటికి వారం, నెల, మూడు నెలల చొప్పున గడువు నిర్ణయించి పరిష్కరిస్తామని పేర్కొన్నారు.

**- రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి**

"రాజకీయాలు ఎన్నికల వరకే. గెలిచిన తర్వాత ప్రభుత్వం



అందరిది. అడిగిన పని న్యాయమైనదైతే, ప్రజలకు ఉపయోగపడేదైతే తప్పకుండా పూర్తి చేస్తాం" అని మంత్రి వివరించారు. ఈ నియోజకవర్గంలో చేస్తున్న ఈ ప్రయోగం రేపు రాష్ట్రవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అమలు చేయడానికి ఒక నమూనాగా నిలుస్తుందని ఆకాంక్షించారు.

**శాఖల వారీగా సమీక్షలు**

ఈనెల 27వ తేదీ నుండి రాష్ట్రవ్యాప్తంగా రెవెన్యూ, హౌసింగ్ శాఖలపై కలెక్టర్లు, ప్రజాప్రతినిధులతో ప్రత్యేక సమీక్షలు నిర్వహించనున్నట్లు మంత్రి ప్రకటించారు. ఇందిరమ్మ ఇళ్లు, భూభారతి సమస్యలను పారదర్శకంగా, వడివడిగా పరిష్కరించి ప్రజలకు మేలు చేకూరుస్తామని హామీ ఇచ్చారు.

**- ప్రజల ఆశీస్సులే నా బలం**

"మీరు మనస్ఫూర్తిగా ఆశీర్వదించి నన్ను గెలిపించారు. మీ ఇంటి పెద్ద కొడుకుగా మీ కష్టాలను తీర్చాల్సిన బాధ్యత నాపై ఉంది. అసాధ్యమైన హామీలు నేను ఇవ్వను కానీ.. మీరు అడిగే సమస్య న్యాయమైనదైతే దాన్ని పూర్తి చేసే బాధ్యత నాది" అని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు పాల్గొని ప్రజల నుంచి విజ్ఞప్తులను స్వీకరించారు.

# శిల్పారామంలో నృత్య ప్రదర్శన....



**మాదాపూర్ క్రైమ్ మిర్రర్ :** కందుల కూచిపూడి నాట్యాలయం మరియు శిల్పారామం ఆధ్వర్యంలో "నృత్య సమ్మేళనం 2026" శనివారం అంఫిథియేటర్ లో రెండు రోజుల ఉత్సవం ఘనంగా ముగిసింది. భారతీయ శాస్త్రీయ నృత్య సంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబించే అద్భుత సాంస్కృతిక మహోత్సవం లో రెండవ రోజు కుమారి దివిజ మరియు కుమారి వైష్ణవి కూచిపూడి నృత్యం, బెంగళూరు నుండి విచ్చేసిన మోహినియాట్టం కళాకారిణి డాక్టర్ హనీ ఉన్నికృష్ణన్, ఇంఫాల్ నుండి విచ్చేసిన మణిపురి కళాకారులూ గోపాల్ సింగ్, ఝార్ఖండ్ నుండి విచ్చేసిన కథక్ కళాకారులూ త్వరిత సర్కార్ మరియు రవి గరిట మరియు శ్రీమతి ఇందిరా పరాశరం వారి శిష్య బృందం కూచిపూడి నృత్య ప్రదర్శనలు అలరించాయి. రెండు రోజుల ఉతసవం లో దేశం నలుమూలల నుండి వచ్చిన ప్రతిభావంతులైన కళాకారులు పాల్గొనడం తమ అద్భుత నృత్య ప్రదర్శనలతో ప్రేక్షకులను అలరించారు. భారతీయ శాస్త్రీయ నృత్యరూపాలు ఈ వేదికపై సజీవంగా ఆవిష్కృతం చేశారు. ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా ప్రముఖ గురువులు శ్రీ పసుమర్తి శేషు బాబు , శ్రీ వేదాంతం విదుమౌళి , కుమారి కొక విజయలక్ష్మి, మిమిక్రీ ఆర్టిస్ట్ మధుసూదన్, శ్రీమతి ఇందిరా పరాశరం లు విచ్చేసి కళాకారులను అభినందించారు. ఈ నృత్య సమ్మేళనం యువ కళాకారులకు తమ ప్రతిభను ప్రదర్శించే వేదికగా నిలవడంతో పాటు, భారతీయ నాట్య సంప్రదాయాల పరిరక్షణకు ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. ఈ సందర్భంగా కందుల కూచిపూడి నాట్యాలయం వ్యవస్థాపక అధ్యక్షులు గురు రవి కూచిపూడి మాట్లాడుతూ..ఈ నృత్య సమ్మేళనాన్ని నిర్వహించడం తనకు ఎంతో ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఈ మహోత్సవానికి సహకారం అందించి, ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే వేదికను అందించిన శిల్పారామం యాజమాన్యానికి మరియు తోటి కళాకారులందరికీ ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

# స్థానిక సంస్థల ఎన్నికలపై కాంగ్రెస్ ఫోకస్

- కార్యకర్తలు సమన్వయంతో పని చేయాలి: నీలం మధు
- సంక్షేమ పథకాలే కాంగ్రెస్ పార్టీ బలం
- సిద్దిపేటలో మళ్లీ కాంగ్రెస్ జెండా లక్ష్యం
- జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాలపై కన్ను
- గ్రూపు విభేదాలకు చెక్ ఐక్యంగా ముందుకు
- అభ్యర్థుల ఎంపికలో కష్టపడేవారికి ప్రాధాన్యం
- పెద్దమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు
- మెదక్ పార్లమెంట్‌లో క్లీన్ స్వీప్ ధీమా




**సిద్దిపేట, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 25:** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయాన్ని లక్ష్యంగా పెట్టుకొని ప్రతి కార్యకర్త సమరోత్సాహంతో పనిచేయాలని మెదక్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి నీలం మధు ముదిరాజ్ పిలుపునిచ్చారు. శనివారం సిద్దిపేట పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఆరు గ్యారంటీలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేర్చాలని సూచించారు. గత పదేళ్ల పాలనలో ఎదురైన సమస్యలను అధిగమిస్తూ ప్రస్తుతం ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తోందన్నారు. రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గృహజ్యోతి వంటి పథకాలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచాయని తెలిపారు. ఒకప్పుడు కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉన్న సిద్దిపేటలో మళ్లీ పార్టీ పతాకాన్ని ఎగురవేయాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని జడ్పీటీసీ, ఎంపీటీసీ స్థానాల్లో గెలుపొందాలని పిలుపునిచ్చారు. కార్యకర్తలే పార్టీకి బలం అని, కష్టపడే వారికి గుర్తింపు ఉంటుందని హామీ ఇచ్చారు. ఎన్నికల సమయంలో గ్రూపు విభేదాలకు తావు లేకుండా అందరూ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అభ్యర్థుల ఎంపికలో కృషి చేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని, పార్టీ నిర్ణయాలకు కట్టుబడి పనిచేయాలని కోరారు. మెదక్ పార్లమెంట్ పరిధిలో కాంగ్రెస్ క్లీన్ స్వీప్ సాధించాలని లక్ష్యంగా పెట్టుకోవాలని పేర్కొన్నారు. అనంతరం సిద్దిపేటలోని శ్రీ పెద్దమ్మ దేవాలయంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సమావేశం మరియు కార్యక్రమాల్లో మహిళా కాంగ్రెస్ అధ్యక్షులు భూధం లక్ష్మీ, మండల అధ్యక్షులు బిక్షపతి, బ్రహ్మ రామచందర్, కౌన్సిలర్లు ఎల్లం యాదవ్, నాయకులు నారాయణ, కలియుద్దీన్, దాస్ అంజన్న, మార్క్ సతీష్ గౌడ్, చింతమడక రాజయ్య, నాయిని శేఖర్, గడిల శ్రీనివాస్, సత్యనారాయణ, గుర్రాల శ్రీహరి, చాంది శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పోతుగల్‌మాచనపల్లి మధ్య కే కోట్ల బీటీ రోడ్డు పనులకు ఘనంగా శంకుస్థాపన

**క్రైమ్ మిర్రర్ షాబాద్:** రంగారెడ్డి జిల్లా, చేవెళ్ల నియోజకవర్గ పరిధిలోని షాబాద్ మండలంలో అభివృద్ధి పనులు వేగవంతం అవుతున్నాయి. ఈ క్రమంలో పోతుగల్ గ్రామం నుండి మాచనపల్లి వరకు నిర్మించనున్న కే కోట్ల విలువైన బీటీ రహదారి పనులకు స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య ఘనంగా శంకుస్థాపన చేశారు. రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత ఈ ప్రాంత ప్రజలకు రవాణా సౌకర్యాలు మెరుగుపడి, వ్యవసాయ మరియు వ్యాపార కార్యకలాపాలకు ఊతమివ్వనుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామీణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ప్రతి గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పన కోసం పెద్ద ఎత్తున నిధులు మంజూరు చేస్తున్నామని, అభివృద్ధి పనులు ఎలాంటి ఆలస్యం లేకుండా కొనసాగుతున్నాయని స్పష్టం చేశారు. అలాగే ప్రతిపక్షాలు అనవసర విమర్శలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తున్నాయని, కానీ ప్రభుత్వం మాత్రం ప్రజల కోసం కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నింటినీ అమలు చేస్తున్నామని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, సీసీ రోడ్లు, అండర్‌డ్రైనేజ్ వ్యవస్థలు వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం శంకుస్థాపనలు చేస్తూ గ్రామాల రూపురేఖలు మార్చే దిశగా ముందుకెళ్తోందని



తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పిసరి సురేందర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ పామెన నర్సింలు, గుడిమల్కాపూర్ వైస్ చైర్మన్ కావలి చంద్రశేఖర్, పిఏసిఎస్ వైస్ చైర్మన్ మద్దూరు మల్లేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బేగరి ఆంజనేయులు, పోతుగల్ మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, మహేందర్ రెడ్డి, తాళ్లపల్లి గ్రామ సర్పంచ్ తాళ్ల మాణిక్యం గౌడ్, రుద్రారం గ్రామ సర్పంచ్ యాది రెడ్డి, చందనవెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు చేవెళ్ల స్వామి, ఇతర గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తయిన తర్వాత ప్రాంతీయ అభివృద్ధికి కొత్త దారులు తెరుచుకుంటాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## జర్నలిస్ట్ యాదిరెడ్డిని పరామర్శించిన టీజేఏ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రానికి చెందిన జర్నలిస్ట్ నాగం యాదిరెడ్డి తండ్రి నాగం నర్సిరెడ్డి ఇటీవల స్వర్గస్తులైనారు. విషయం తెలుసుకున్న తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మొహమ్మద్ షానూర్ బాబా శనివారం జర్నలిస్ట్ నాగం యాదిరెడ్డి ఇంటికి



వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన వెంట తెలంగాణ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి గుర్రం మల్లేష్ , టీ జే ఏ మండల ప్రధాన కార్యదర్శి పొన్నగాని సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

## నూతన పార్టీ ఆవిర్భావ సభకు భారీగా తరలిన జనం



కాబోయే ముఖ్యమంత్రి కవిత : కప్పాటి పాండురంగా రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు కవిత ఏర్పాటు చేయనున్న నూతన పార్టీ ఆవిర్భావ సభకు మహేశ్వరం నియోజకవర్గం నుండి తెలంగాణ జాగృతి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు శనివారం భారీ సంఖ్యలో తరలివెళ్లారు. మేడ్చల్ జిల్లా మునిరాబాద్‌లో జరిగిన ఈ సభకు మహేశ్వరం శ్రేణులు తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి, యువజన విభాగం నాయకుడు కర్నాటి చంద్రకాంత్ జెండా ఊపగా ఉత్సాహంగా పయనం అయ్యారు. ఈ సందర్భంగా తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు కప్పాటి పాండురంగా రెడ్డి మాట్లాడుతూ నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడే కవిత పేద ప్రజల అండదండలు, ఆశీర్వాదం మెండుగా ఉన్నాయని, రాబోయే రోజుల్లో ఖచ్చితంగా రాష్ట్ర పగ్గాలు చేతబట్టి ఆమె ముఖ్యమంత్రి కావడం తథ్యమని ఆశాభావం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా విస్తృత స్థాయి ప్రజాభిప్రాయ సేకరణ అనంతరం, మెజారిటీ ప్రజల ఆకాంక్షల మేరకే కవిత ఈ నూతన (టీఆర్ఎస్) పార్టీని ఏర్పాటు చేశారని, అధికార కాంగ్రెస్ పార్టీ ప్రజా సమస్యలను పూర్తిగా విస్మరించి, నిధులు దండుకోవడంలోనే నిమగ్నమైందని, అదేవిధంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడంలో పూర్తిగా విఫలమైందని, తమ నూతన పార్టీ ఆవిర్భావం అనంతరం, పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలను తీవ్ర స్థాయిలో ఎండగడతామని, నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాడుతామని కప్పాటి పాండురంగా రెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమములో మహేశ్వరం నియోజకవర్గానికి చెందిన జిల్లా యువజన నాయకుడు కర్నాటి చంద్రకాంత్, రాయకంటి జగన్ శివరామకృష్ణ, ఇందిరమ్మ పలువురునాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడుతున్న కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున ఎంపిడివో కి వినతి

**క్రైమ్ మిర్రర్, నేరేడుచర్ల:** నేరేడుచర్ల మండలం వైకుంఠపురం గ్రామ పంచాయతీలో అవినీతికి పాల్పడుతున్న కార్యదర్శిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త తక్కెళ్ళ నాగార్జున శనివారం ఎంపిడివో కి వినతి పత్రం అందించారు. అనంతరం మాట్లాడుతూ ఉమ్మడి వైకుంటపురం , జానలదిన్న గ్రామపంచాయతీ పరిధిలో విధులు నిర్వహిస్తున్న గ్రామ కార్యదర్శి ఇంటి అసెస్మెంట్ కాపీలకి యజమాని దగ్గర అక్రమ వసూలకి పాల్పడ్డాడని రుజువులతో సహా ఎంపీడీవో కి అందించామని, అలాగే స్పెషల్ ఆఫీసర్ పాలనలో నిధుల దుర్వినియోగం అయినట్టు కూడా ఆరోపణలు ఉన్నాయన్నారు. ప్రజా సమస్యలు వదిలి అక్రమాలకు పాల్పడుతున్న కార్యదర్శిపై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కోరారు.





## చెరువుల శుద్ధికరణ కోసం వినతి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మీర్పేట్ పరిధిలోని చెరువులో గుర్రపు డెక్క తో దుర్గంధపు వాసనతో పాటు దోమల స్వైర విహారంతో స్థానిక ప్రజలు, ఉదయం సాయంత్రం వాకింగ్ కి వచ్చే ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, వీటి నివారణకై చెరువులో నెలకొన్న గుర్రపు డెక్క ను తొలగించాలంటూ జిహెచ్ఎంసి బడంగ్పేట్ సర్కిల్ కార్యాలయంలో డి ఈ అభినవ్ కు మాజీ కార్పొరేటర్ ఎడ్ల మల్లేష్ ఆధ్వర్యంలో కాలనీవాసులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మీర్పేట్ పరిధిలోని చెరువులకు కోట్ల నిధులతో సుందరీకరణ చేసి సరైన పర్యవేక్షణ లేకపోవడంతో చెరువుల్లో నిండుకున్న గుర్రపుడెక్కతో దుర్గంధభరితంగా మారిందని, ఉదయం సాయంత్రం వాకింగ్ నిమిత్తం వచ్చే ప్రజలు దోమలతో, వాసనతో ఇబ్బందులు పడుతున్నారని వీటి నివారణకు చెరువులో నెలకొన్న గుర్రపు డెక్కను తొలగించి దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని అధికారులను కోరడం జరిగిందని ఎడ్ల మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అసోసియేషన్ కమిటీ సభ్యులు, అయోధ్య నగర్ కాలనీ వెల్ఫేర్ కమిటీ అధ్యక్షులు వేముల సత్యనారాయణ, కాలనీ ముఖ్య సలహా దారులు బళ్లారి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు కిరణ్ కుమార్, కాలనీ అధ్యక్షులు తులసిరెడ్డి, ప్రధాన కార్యదర్శి రాజేశ్వర్ రెడ్డి, కాలనీ పెద్దలు విజయ్ కుమార్, ఎంఎల్ఆర్ కాలనీ జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, కాలనీ సభ్యులు నాగభూషణం, జనార్దన్, సత్యనారాయణ, రఘు, పట్నాయక్, కాలనీ సభ్యులు పాల్గొనడం జరిగింది.

## మృతుడు గనగాని యాదయ్య గౌడ్ కుటుంబానికి ఆర్థిక సహాయం

**అందచేసిన మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్,బచ్చు రాధాకిషన్**

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం కూరెళ్ళ గ్రామంలో శనివారం రోజు అకాల మరణం చెందిన గనగాని యాదయ్య గౌడ్ ఆత్మకి శాంతి చేకూరాలని శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు కూరెళ్ళ మాజీ సర్పంచ్ భాషబోయిన ఉప్పలయ్య యాదవ్ 5000 రూపాయలు బిఆర్ఎస్ నాయకులు బచ్చు రాధాకిషన్ 5000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో వార్డులు సభ్యులు భాషబోయిన పాండు యాదవ్,వడ్లకొండ ధనలక్ష్మి నరసింహ,బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు ఎరుకల స్వామి గౌడ్,జనరల్ సెక్రెటరీ గడ్డం అశోక్,బిఆర్ఎస్ జిల్లా నాయకులు ఉప్పల నరసింహ, భాషబోయిన నరేష్ యాదవ్, కూరెల్ల నాగయ్య మరియు తదితరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహిస్తున్న ఫ్రొబెల్స్ పాఠశాల యజమాన్యం

- గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డుల ప్రధానం
- విద్యార్థులను ప్రోత్సహించేందుకే అవార్డుల అందజేత: ప్రిన్సిపాల్ శ్రీధర్

**క్రైమ్ మిర్రర్, మల్కాజిగిరి :** విద్యార్థులకు చదువుతోపాటు వారికి నైపుణ్యం ఉన్న రంగంలో రాణించేందుకు తమ పాఠశాల ఉపాధ్యాయులు, యజమాన్యం పూర్తిగా సహకరిస్తారని ఫ్రొబెల్స్ గార్డెన్ పాఠశాల నిర్వాకులు ప్రిన్సిపాల్ పురం శెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. శనివారం పాఠశాలలో నిర్వహించిన గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా తమ తమ తరగతులలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని,విద్యార్థులకు అవార్డులు ప్రధానం చేసి వారిని అభినందించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ పేద మధ్యతరగతి ప్రజలను దృష్టిలో ఉంచుకొని వారికి అందుబాటులో ఎన్నో ఏళ్లుగా తమ విద్యాసంస్థ నడిపిస్తున్నామని తెలిపారు. తమ పాఠశాలలో విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు, యోగ, సంస్కృతిక కార్యక్రమాల్లో రాణించేందుకు విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఉత్తమ ఫలితాలను సాధిస్తున్నామని తెలిపారు. విద్యార్థులు చదువుని కష్టపడి కాకుండా ఇష్టపడి చదివినప్పుడే జీవితంలో వారు అనుకున్న సాధిస్తారని పేర్కొన్నారు. విశాలమైన వాతావరణంలో అన్ని సౌకర్యాలతో విద్యార్థులను అన్ని రంగాలలో ప్రోత్సహించేందుకు తమ ఉపాధ్యాయులు ఎల్లవేళలా సిద్ధంగా ఉంటారని తెలిపారు. 2026- 27 అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని




తెలిపారు. అన్ని వసతులు కలిగిన తమ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ప్రిన్సిపల్ శ్రీధర్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన మూడవ తరగతి విద్యార్థిని బత్తుల దివ్యాంక యాదవ్ కు ప్రిన్సిపల్ శ్రీధర్ అవార్డు అందజేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జనగణన నమోదుకు ప్రజలు సహకరించాలి

- స్వీయ గణనపై ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం
- మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి

**చౌటుప్పల్,ఏప్రిల్ 25, క్రైమ్ మిర్రర్:** వచ్చేనెల మే 11 నుండి జూన్ 06 వరకు జరిగే ఇండ్ల గణన కార్యక్రమంలో తమ ఇంటి వద్దకు వచ్చే ఎన్యూమారేటర్లకు సరైన వివరాలను అందించి ప్రజలు సహకరించాలని చౌటుప్పల్ మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామిరెడ్డి కోరారు. శనివారం చౌటుప్పల్ మున్సిపల్ పాత కార్యాలయం భవనంలో కార్యక్రమంలో ఆయన పాల్గొని మున్సిపల్ సెక్షన్ అధికారులు, రెగ్యులర్, అవుట్సోర్సింగ్ మరియు మెప్మా సిబ్బంది, బి ఎల్ ఓ లతో సెన్సస్ స్వీయ గణన కార్యక్రమంపై అవగాహన సమావేశంను నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ జి. వెంకట్ రామ్ రెడ్డి మాట్లాడుతూ...ప్రభుత్వం చేపట్టిన ఈ స్వీయ గణన కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగులందరూ తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు.తమ కుటుంబ వివరాలను నమోదు చేసుకోవాలని, చౌటుప్పల్ పుర ప్రజలు, బంధుమిత్రులు,కుటుంబ వివరాలు నమోదు చేయడంలో సహాయపడాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చౌటుప్పల్ పుర ప్రజలకు ప్రత్యేక సూచనలు జారీ చేశారు. జనగణన 2026-27లో భాగంగా, ప్రజలు తమ ఇంటి జనాభా వివరాలను ఆన్‌లైన్‌లో



నమోదు చేసుకోవాలని కోరారు: స్వీయ గణన ఈనెల 26వ తేదీ నుండి వచ్చేనెల మే 10 వ తేదీ వరకు ప్రజలు ఒవ.షవఅ-ఒబం.గ్రీఞ.ఇన్ వెబ్‌సైట్ లో ద్వారా తమ వివరాలను నమోదు చేసుకొని, తమ మొబైల్‌కు వచ్చే " ఎస్ ఈ ఐడి నెంబర్ "ని భద్రపరుచుకోవాలని సూచించారు. వచ్చేనెల 11 వతేదీ నుండి జూన్ 09 వ తేదీ వరకు జరిగే ఇండ్ల గణన నిమిత్తం, తమ ఇంటి వద్దకు వచ్చే ఎన్యూమరేటర్లకు పైన పేర్కొన్న వివరాలను సమర్పించవలసిందిగా ప్రజలకు తెలియజేశారు.ప్రజలందరూ ఈ ప్రక్రియలో బాధ్యతాయుతంగా పాల్గొని సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

# కార్మికులారా కదలిరండి... మేడే ను విజయవంతం చేయండి

- టిఎస్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి

**క్రైమ్ మిర్రర్, హుజూర్ నగర్ :** మే ఒకటో తేదీన జరిగే మేడే కార్యక్రమాలను విజయవంతం చేయడానికి పెద్ద ఎత్తున కార్మికులు, ఉద్యోగులు, శ్రమజీవులు పాల్గొనాలని టిఎస్టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీతల రోషపతి పిలుపునిచ్చారు.హుజూర్నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామంలో జరిగిన గ్రామపంచాయతీ వర్కర్స్ సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, భారతదేశంలో కార్మిక వర్గం స్వాతంత్ర్యం రాకముందు నుంచే అనేక పోరాటాలు చేసి హక్కులను సాధించుకున్నదని తెలిపారు. ప్రస్తుతం కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్లు కార్మికులకు మెడలో ఉరితాడు లాంటివని విమర్శించారు. దేశవ్యాప్తంగా ఐక్య కార్మిక సంఘాలు లేబర్ కోడ్లను రద్దు చేయాలని అనేక రూపాల్లో ఆందోళనలు చేపట్టినా, ప్రభుత్వం స్పందించకపోవడం అన్యాయమని అన్నారు. రోమ్ నగరం



తగలబడుతున్నప్పుడు నీరో చక్రవర్తి విడిల్వాయించినట్లు, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రధాని నరేంద్ర మోదీ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. తక్షణమే లేబర్ కోడ్లను రద్దు చేయాలని, గతంలో ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వంలో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులు, గ్రామపంచాయతీ, మున్సిపల్ వర్కర్లను శాశ్వత ఉద్యోగులుగా మార్చాలని డిమాండ్ చేశారు. అంతవరకు కనీసం నెలకు రూ. 26,000 వేతనం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో కష్టాల నాగరాజు, శ్రావణి, కాటయ్య, మేరీ, వెంకన్న, రామారావు, సరిత, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో ఇసుక కమిటీ సమావేశం

- శాస్త్రీయ పద్ధతిలో ఇసుకను తొలగించాలి : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- చెక్‌డ్యామ్‌లు కాపాడడం, నీటి నిల్వ సామర్థ్యం పెంచడమే ప్రభుత్వ లక్ష్యం
- అక్రమ ఇసుక తవ్వకాలతో చెక్‌డ్యామ్‌లు దెబ్బతినే ప్రమాదం
- అక్రమ రవాణా నివారణకు కఠిన చర్యలు : జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** జిల్లాలోని చెక్‌డ్యామ్‌లలో పేరుకుపోయిన ఇసుకను శాస్త్రీయ పద్ధతిలో తొలగించడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడంతో పాటు భూగర్భ జలాల పునర్వ్యవస్థీకరణకు దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధ్యక్షతన మైనింగ్ శాఖ ఆధ్వర్యంలో శనివారం ఐడిఓసి కార్యాలయంలో జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో మల్హర్‌రావు మండలంలోని వివిధ చెక్‌డ్యామ్‌లలోని ఇసుకను డీ-సిల్టింగ్ ద్వారా తొలగించే అంశాలపై విస్తృతంగా చర్చించారు. వల్లంకుంట గ్రామం వద్ద అడవిసోమనపల్లి చెక్‌డ్యామ్, మల్లారం గ్రామంలోని చిన్న ఓదెల చెక్‌డ్యామ్, తాడిచెర్ల గ్రామంలోని గోపాల్‌పూర్ మరియు ఖమ్మంపల్లి చెక్‌డ్యామ్‌లలో ఇసుక తొలగింపుపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు.



జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని, సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే, ఇసుక తవ్వకాల ప్రక్రియలో ప్రభుత్వ మార్గదర్శకాలు కచ్చితంగా పాటించాలని, అక్రమ రవాణా నివారణకు కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, మైనింగ్ ఏడీ జయరాజ్, డిపిఓ శ్రీలత, పెద్దపల్లి టిజిఎండిసి పిఓ విష్ణు వర్ధన్, ఇరిగేషన్ డీఈఈ రమేష్, ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ వినీత్, ఎన్విరాన్మెంటల్ ఏఈ అభిషేక్ తదితరులు పాల్గొన్నారు.

# మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

- స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు

**యాదాద్రి జిల్లా,ఏప్రిల్ 25,క్రైమ్ మిర్రర్ :** ప్రతి ఒక్కరు మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వలన మలేరియా వంటి రోగాల బారిన పడకుండా కాపాడుకోవచ్చునని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు అ శనివారం ప్రపంచ మలేరియా దినోత్సవం సందర్భంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిజిహెచ్ ఆసుపత్రి భువనగిరి లో అవగాహన సమావేశం నిర్వహించారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఎం మనోహర్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. మన చుట్టూ ఉన్న పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు నీటి నిల్వలు లేకుండా చూడడం ద్వారా దోమల వ్యాప్తిని అరికట్టవచ్చునని ఆయన సూచించారు.నివాస ప్రాంతాల్లో పాత టైర్లు, కూలర్లు, తాగి పడ వేసిన కొబ్బరి బోండాలు,నిల్వ నీరు దోమలకు ఆవాసంగా మారకుండా చూడాలన్నారు. ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం నిర్వహించే ఫ్రైడే.. డ్రై డే కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ




అధికారి డాక్టర్ ఎం మనోహర్ మాట్లాడుతూ.. దోమ కాటు చిన్న నిర్లక్ష్యంతో ప్రాణాలు కోల్పోయే అవకాశం ఉందన్నారు. ప్రపంచాన్ని జయించిన విశ్వ విజేత అలెగ్జాండర్ దోమ కాటుకు గురై మరణించిన విషయాన్ని గుర్తు చేశారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా జనరల్ ఆస్పత్రి సూపరిండెంట్ డాక్టర్ పాండు నాయక్, ఆర్ ఎం ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఎన్ వంశీకృష్ణ, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ వీణ, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపల్ స్వరాజ్య లక్ష్మి, వైద్య అధికారిని డాక్టర్ నిరోషా, సబ్ యూనిట్ అధికారులు, నర్సింగ్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ జిల్లా అధ్యక్షులుగా ఏంఆర్ రవిందర్ సెక్రటరీ బోట్ల రాజేశ్వర్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 25:** యాదాద్రి భువనగిరి జిల్లా తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఎస్సీ అండ్ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రిజిస్ట్రేషన్ నెంబర్ 202/2010 యాదాద్రి భువనగిరి జిల్లా సర్వసభ్య సమావేశం భువనగిరి ఎల్లమ్మ టెంపుల్,అచ్యుత్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఆయనతో పాటు టీజీస్పడీసీల్ కంపెనీ సెక్రటరీ ఎస్ .రాములు ట్రాన్స్కో ప్రెసిడెంట్ పి రాజనర్సు, సరూర్ నగర్ ప్రెసిడెంట్ పి రవీందర్ హప్సిగూడ సర్కిల్ ప్రెసిడెంట్ ఇ జనార్ధన్ భువనగిరి ఏ ఇ సాయి కృష్ణ ఆధ్వర్యంలో యాదాద్రి జిల్లా మరియు భువనగిరి డివిజన్ నూతన కమిటీ ఏకగ్రీవంగాఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర సెక్రటరీ జనరల్ మాతంగి శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ అసోసియేషన్ కార్మికుల పక్షపాతిగా పనిచేస్తూ ట్రేడ్ యూనియన్లకు దీటుగా కార్మికుల సమస్యలపై పోరాడుతుందని గుర్తు చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులుగా ఎం ఆర్ రవీందర్ జిల్లా సెక్రెటరీగా బొట్ల రాజేశ్వర్ వైస్ ప్రెసిడెంట్లు గా వంగాల మల్లేష్, ఆడెపు శ్రీకాంత్ ,వర్కింగ్ ప్రెసిడెంట్ నరసింహా నాయక్ ,అసిస్టెంట్ సెక్రెటరీగా నల్ల మహేష్ , జిల్లా చీఫ్ అడ్వాయిజర్ గా సి హెచ్ పాపులు ,ట్రెజరర్ ఎం లింగయ్య, ఆర్గనైజింగ్ సెక్రటరీ జి సిద్ధేశ్వర్ ,ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా రమేష్, జయరాజు లను ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు. భువనగిరి డివిజన్ అధ్యక్షులుగా బాలెంల దుర్గయ్య, డివిజన్ సెక్రెటరీగా కందుకూరు యాదయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ బొట్ల నరేష్,వైస్ ప్రెసిడెంట్ పొడిచేటి మహేష్, గోవర్ధన్, డివిజన్ అసిస్టెంట్ సెక్రటరీ వీసం శ్రీనివాస్,ఆర్గనైజింగ్ సెక్రటరీ బద్దుల శివ, ట్రెజరరు భూపతి మల్లేష్ ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ గా నరసింహ, భరత్ తదితరులు ను ఎన్నుకోవడం జరిగింది. అనంతరం వారిని శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



# బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలిగా ఎరుకల శారద గౌడ్

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం శనివారం రోజున భారతీయ జనతా పార్టీ రాష్ట్ర మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలుగా ఎన్నికైన ఎరుకల శారద గౌడ్ కి హార్దిక శు భాకాంక్షలు తెలిపిన ఆత్మకూరు(ఎం)మండల బిజెపి మరియు బిజెవైఎం నాయకులు.



# జాతీయ ఉపాధి హామీ పనులు, సీసీ రోడ్ల నిర్మాణాలను అడ్డుకుంటున్న ఎమ్మెల్యే మందుల సామెల్‌పై తీవ్ర ఆరోపణలు



**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 25:** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలంలోని పాలడుగు, పనకబండ, రాగిబాయి గ్రామాల్లో జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టాల్సిన పనులు, సీసీ రోడ్ల నిర్మాణాలను స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ కావాలనే అడ్డుకుంటున్నారని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పాలడుగు సర్పంచ్ రెబల్ అభ్యర్థి కావడం కారణంగా వ్యక్తిగత అక్కసుతో ఎమ్మెల్యే అభివృద్ధి కార్యక్రమాలను నిలిపివేస్తున్నారని తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. రాజకీయ ద్వేషాలతో గ్రామాల అభివృద్ధిని బలిచేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కేంద్రంలోని మోదీ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనతో పాటు మౌలిక సదుపాయాల అభివృద్ధికి కీలకంగా అమలు చేస్తున్న జాతీయ ఉపాధి హామీ పథకం పనులను అడ్డుకోవడం అత్యంత దురదృష్టకరం. దీనివల్ల పేద ప్రజలు ఉపాధి అవకాశాలు కోల్పోవడంతో పాటు గ్రామాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కూడా నిలిచిపోతున్నాయి.ఈ పరిస్థితుల్లో, వెంటనే సంబంధిత ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని నిలిచిపోయిన ఉపాధి హామీ పనులు, సీసీ రోడ్ల నిర్మాణాలను పునఃప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా బీజేపీ మోత్కూర్ మండల పార్టీ అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే తీరును తీవ్రంగా ఖండిస్తూ, అభివృద్ధి పనులను అడ్డుకోవడం పూర్తిగా అన్యాయమని పేర్కొన్నారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని, లేకపోతే ప్రజల ఆగ్రహానికి గురవ్వాల్సి వస్తుందని హెచ్చరించారు.

# పరిపాలన అభివృద్ధిలో మహిళల పాత్ర

- మండల మహిళా సమైఖ్య కార్యాలయంలో విజయవంతంగా ముగిసిన రెండు రోజుల శిక్షణ కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్, ఆత్మకూరు(ఎం) ఏప్రిల్ 25:** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని మహిళా సమాఖ్య కార్యాలయంలో పరిపాలన అభివృద్ధిలో మహిళల పాత్రపై నిర్వహిస్తున్న రెండో రోజు శిక్షణ కార్యక్రమం విజయవంతంగా పూర్తైంది. ఈ కార్యక్రమాన్ని నీడ్స్ (చీజుజుణా) మరియు సరస్వతి ఎడ్యుకేషన్ సొసైటీ (రాజుగా) సంస్థలు సంయుక్తంగా నిర్వహించాయి. ఈ శిక్షణలో మహిళలకు స్థానిక పరిపాలనలో వారి భాగస్వామ్యం, నాయకత్వ లక్షణాలు, నిర్ణయాల్లో వారి పాత్ర, గ్రామ అభివృద్ధిలో మహిళల ప్రాధాన్యత వంటి అంశాలపై విస్తృతంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మహిళలు చర్చల్లో చురుకుగా పాల్గొని తమ అనుభవాలను పంచుకున్నారు. ప్రత్యేకంగా గ్రామ స్థాయి సమస్యలను గుర్తించడం, పరిష్కార మార్గాలను ఆవిష్కరించడం, ప్రభుత్వ పథకాల వినియోగం వంటి విషయాల్లో ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించారు. మహిళలు స్వయం సమాఖ్యల ద్వారా సామాజిక మార్పు సాధించగలరని శిక్షణదారులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు(ఎం) మరియు తిమ్మాపురం సర్పంచులు బి.ధనలక్ష్మి , కే.లక్ష్మమ్మ , వార్డు మెంబర్స్ నోముల రజిత, రంగ సంధ్యారాణి, తవిటి శైలజ, బోస్కో సేవ కేంద్రం వి లీడ్ రీజినల్ కోఆర్డినేటర్ సోడా బత్తిన అంబేద్కర్, తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ ఏ. శిరీష, స్కోప్ మండల కోఆర్డినేటర్ సిహెచ్ వెంకటేష్, జ్యోతి ఆత్మకూరు మండలంలోని ఆత్మకూరు, కేసారం, రాయిపల్లి, తిమ్మాపురం మరియు యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి, చిన్న కందుకూరు, మహబూబ్ పేట గ్రామాల నుండి మహిళా సంఘాల ప్రతినిధులు, వాలంటీర్లు జ్యోతి, రేణుక, సులోచన, సరిత, మధుసూదన్ రెడ్డి మరియు సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు. శిక్షణ ముగింపు సందర్భంగా మహిళలు తమ గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనాలని సంకల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమం మహిళల సాధికారతకు మరియు సమగ్ర గ్రామాభివృద్ధికి దోహదపడుతుందని నీడ్స్ మరియు ఎస్ఈఎస్ సంస్థల నిర్వాహకులు కె .శ్రీశైలం మరియు వి.సోమనర్సయ్య ఆశాభావం వ్యక్తం చేశారు.

# జనాభా స్వయం గణనపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి

- అధికారులు స్వీయ గణనపై విస్తృత ప్రచారం నిర్వహించాలి...
- యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి



**యాదాద్రి జిల్లా, ఏప్రిల్ 25,క్రైమ్ మిర్రర్:** జనగణన- 2027లో భాగంగా స్వీయ గణనలో,ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా స్వయం గణనపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి ఒక ప్రకటనలోతెలిపారు. జన గణనను రెండు విడతలుగా నిర్వహించడం జరుగుతుందని, మొదటి విడతలో మే 11వ తేదీ నుండి జూన్ 9వ తేదీ వరకు ఇండ్ల గణన, రెండవ విడతలో జనగణన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. డిజిటల్ సాంకేతికతను ఉపయోగించి నాణ్యమైన, స్పష్టమైన జాబితా రూపొందించడం జరుగుతుందని, ఇందు కొరకు ఎన్యుమరేటర్లు, సూపర్వైజర్లకు తగు శిక్షణ అందించడం జరుగుతుందని తెలిపారు. స్వీయ గణన కార్యక్రమం నిర్వహణలో ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ప్రముఖ వ్యక్తులు, గణన అధికారులు, యువత, స్వయం సహాయక సంఘాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు స్వీయ గణన పోర్టల్ అందుబాటులో ఉంటుందని, జిల్లాస్థాయి జనగణన అధికారులు ప్రతిరోజు స్వీయ గణన వివరాలను సమీకరించాలని తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, గ్రామపంచాయతీలు, మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపాలిటీలలో స్వీయ గణనపై ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. జిల్లా అధికారులు, మున్సిపల్ కమిషనర్లు స్వీయ గణన కార్యక్రమ కార్యాచరణను పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమలు జనాభా ప్రాతిపదికన చేపట్టడం జరుగుతుందని, ఈ క్రమంలో స్పష్టమైన జాబితా రూపొందించేందుకు జిల్లా ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ నెల 26వ తేదీ నుండి మే 10వ తేదీ వరకు ఆన్ లైన్ లో ట్రీజూం://ం౨.ఎఎఅంబం.ౖశీఱ.అఅ వెబ్ సైట్ ద్వారా స్వీయ గణన చేసుకోవచ్చని, జనగణలో భాగంగా అధికారులు ఇంటికి వచ్చినప్పుడు స్వీయ గణన ఐ.డి. అందించవచ్చని తెలిపారు. జన గణన కొరకు అధికారులు వచ్చిన సమయంలో ప్రజలు వాస్తవ సమాచారాన్ని అందించాలని తెలిపారు. దినపత్రికలు, లోకల్ కేబుల్ చానళ్లు, వాట్సాప్ గ్రూపులు, సోషల్ మీడియా, కార్యాలయాలను ప్రదర్శన ద్వారా ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు.

# ఉచిత ఆరోగ్య శిబిరాలను ప్రజల సద్వినియోగం చేసుకోవాలి

- తంగిడిపల్లిలో ఉచిత ఆరోగ్య శిబిరం...
- వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య
- మండల వైద్యాధికారి డాక్టర్ సిహెచ్ కాటంరాజు



**చౌటుప్పల్,ఏప్రిల్ 25, క్రైమ్ మిర్రర్:** గ్రామాలలో నిర్వహించే ఉచిత ఆరోగ్య వైద్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యంగా ఉండాలని చౌటుప్పల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య అన్నారు. శనివారం "ప్రజా పాలన -ప్రగతి నివేదిక " "టీబీ ముక్త్ భారత్" లో భాగంగా చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని తంగడపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో మండల వైద్యాధికారి డాక్టర్. చింతకింది కాటంరాజు పర్యవేక్షణలో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య,కౌన్సిలర్లు ఊదరి యాదయ్య, కొయ్యడ శేఖర్ లు పాల్గొని వారి చేతుల మీదుగా ప్రారంభించారు . ఈ క్యాంపులో పాల్గొన్న రోగులకు ఎక్సరే మిషన్ ద్వారా అందరికి ఉచితంగా ఎక్స్ రే తీశారు . బీపీ, షుగర్,కాన్సర్ వంటి పరీక్షలు చేసి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు . ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉబ్బు వెంకటయ్య మాట్లాడుతూ.. ఇటువంటి క్యాంపులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యమే -మహాభాగ్యం అని అందరు ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు.ఎలాంటి ఆరోగ్య సమస్యలు వచ్చినా వెంటనే వైద్యులని సంప్రదించాలని ఆరోగ్య సూచనలు పాటించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డం రాజారత్నం,డాక్టర్. జయంత్, డాక్టర్. సౌజన్య,వేణు,సరళ గంగాధర్,సత్యనారాయణ, ఝాన్సీ, ఇస్తారి,టీబీ సూపెర్వైసోర్స్ శ్రీనివాస్ రెడ్డి, ఇందిర లాబ్ టెక్నీషియన్, ఎక్స్ రే టెక్నీషియన్,ఆశలు పాల్గొన్నారు.

# నిప్పులు చెరిగే ఎండలో చెమటోడుస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించలేరా...?

- పని ప్రదేశంలో రోజుకు రెండుసార్లు ముఖ ఆధారిత హాజరును రద్దు చేయాలి
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మా

**బీబీనగర్, ఏప్రిల్ 25(క్రైమ్ మిర్రర్):** నిప్పులు చెరిగే ఎండలో చెమటోడుస్తున్న కూలీలకు కనీస సౌకర్యాలు కూడా కల్పించడంలో పాలకులు, అధికారులు ఘోరంగా విఫలమయ్యారని తెలంగాణ వ్యవసాయ కార్మిక జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ్మ విమర్శించారు. పని ప్రదేశంలో ముఖ ఆధారిత ఎన్.ఎం.ఎం.ఎస్ యాప్ ద్వారా రోజుకు రెండుసార్లు ఫోటో తీయడం వల్ల సాంకేతిక సమస్యలతో కార్మికులు అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని వెంటనే ముఖ ఆధారిత హాజరును రద్దు చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం బీబీనగర్ ఎంపీడీవో కార్యాలయం ముందు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని " ధర్నా" కార్యక్రమాన్ని నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండే ఉపాధి హామీని ఎత్తివేయడానికి అనేక కుట్రలు చేస్తూ కొత్త కొత్త జీవోలు తెస్తూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి జి రామ్ జీ పథకం తెచ్చి కార్మికుల పొట్ట కొట్టిందని అన్నారు. చట్టం మార్చి హక్కుగా ఉన్న పనిని అడుకునే విధంగా మార్చారని విమర్శించారు. చేసిన పనికి వేతనాలు సకాలంలో అందకపోవడం, నెలల తరబడి బకాయిలు పేరకపోవడం వల్ల కార్మికులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. మరోపక్క కఠినమైన వాతావరణం పరిస్థితులలో ప్రధానంగా ఎండలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం కూడా దక్కడం లేదని విమర్శించారు.సంవత్సరానికి 200 రోజుల పని దినాలు కల్పించి, రోజు కూలీ 800 ఇవ్వాలని అన్నారు. పని ప్రదేశంలో కార్మికులు గాయపడితే వైద్య ఖర్చులు మొత్తం ప్రభుత్వమే భరించాలని, ప్రమాద బీమా సౌకర్యం కూడా అందించాలని కోరారు. ఉపాధి హామీ పథకం అమలులో కీలక పాత్ర పోషిస్తున్న ఏపీఓలకు, టెక్నికల్ అసిస్టెంట్లకు, ఫీల్డ్ అసిస్టెంట్లకు వేతన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, వారందరినీ ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం సూపరిండెంట్ రవి శివకుమార్, ఏపీవో కళావతి గార్లకు కార్మికులతో కలిసి డిమాండ్లతో కూడిన మెమోరండం అందించినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు కొలిచెలమె ప్రసన్న, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ సిఐటియు మండల కన్వీనర్ బండారి శ్రావణ్, మండల నాయకులు ఎస్.డి ఉమర్, ఫీల్డ్ అసిస్టెంట్లు, వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు ఎన్. నర్సింహ, ఓ. లత, బి. నర్సింహ, బి. శివకుమార్, బండారి శ్రీరాములు, సత్యలక్ష్మి , సబిత , లావణ్య , దీపిక , చిత్రా, కృష్ణవేణి, సప్న , రేణుక , మమత తదితరులు పాల్గొన్నారు.

